సీటుబెల్ట్ లేకపోవడం.. స్పీడ్ లిమిట్ దాటడం..

• సైరస్ మిస్త్రీ విషాదాంతానికి కారణాలు

ముంబై : ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ, సహ ప్రయాణికుడు సీటు బెల్ట్ లేకుండా కారులో ప్రయాణించారని వెల్లడైంది. అత్యంత వేగంతో కారు వెళ్లడం, వెనుక సీట్లో ఉన్న వీరు సీటుబెల్టులు లేకుండా ఉండటంతో తీవ్రగాయాలకు లోనై మృతిచెందారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆదివారం వీరు ప్రయాణిస్తున్న మెర్సిడెజ్ బెంజ్ కారు ఫల్గార్ జిల్లాలో రోడ్‌పై ఓవర్‌స్పీడ్‌తో వెళ్లడం, డ్రైవర్ నిర్లక్ష్యం, ముందు ఏముందో తెలుసుకోవడంలో సరైన అంచనాకు రాకపోవడం (ఎర్రర్ ఆఫ్ జడ్జిమెంట్) వంటివి యాక్సిడెంట్‌కు దారితీసి మిస్త్రీకి , ఆయనతో పాటు వెనుక సీట్లో ఉన్న జహంగీర్ పండోలేకు ప్రాణాల మీదికి వచ్చింది. కారును ముంబైకి చెందిన ప్రముఖ లేడి డాక్టర్, గైనకాలిజిస్టు అనహిత పండోలే నడిపారు. ముందు సీట్లో ఆమె పక్కన భర్త దేరియస్ ఉన్నారు. కారు డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో వీరిరువురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. కారు చెక్‌పోస్టు నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని ప్రమాద ఘటనా స్థలికి కేవలం 9 నిమిషాలలోనే చేరింది. అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన నదీ వంతెనపై వేగంగా కారు నడిపినట్లు నిర్ధారణ అయిందని ముంబై పోలీసు అధికారి ఒకరు తెలిపారు. కారు ప్రయాణికులు వెనక లేదా ముందు సీట్లలో ఎక్కడ కూర్చున్నా తప్పనిసరిగా సీటుబెల్టులు ధరించాలనే అంశం ఇప్పటి ఘోర ప్రమాదం తరువాత తిరిగి వెలుగులోకి వచ్చింది. ఈ ప్రాంతంలోని సిసిటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తే కారు వేగం, రాంగ్‌రూట్‌లో వెళ్లడం వంటి అంశాలు రికార్డు అయ్యి కన్పించాయి. చరోటి చెక్‌పోస్టు వద్ద సిసిటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఫల్గార్ పోలీసులు తెలిపారు. మిస్త్రీ, జెహంగీర్ పండోలే భౌతికకాయాలను పోస్టుమార్టానికి ప్రభుత్వ అధీనంలోని జెజె హాస్పిటల్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడ్డ అనహిత, దేరియస్‌లను ముంబైలోని ఓ ప్రముఖ ఆసుపత్రికి చికిత్సకు పంపించారు.

కత్తిపోట్ల దాడులు కలవరం

• కెనడాలో 13 చోట్ల ఘటనల్లో 10 మంది మృతి

రెగినా : కెనడాలో రెండు ప్రాంతాలలో దాదాపు 13 చోట్ల జరిగిన వరుస కత్తిపోట్ల దాడుల సంఘటనలలో మొత్తం 10 మంది మృతి చెందారు. దీనిని కెనడాలోజరిగిన అత్యంత దారుణ సామూహిక హత్యాకాండగా భావిస్తున్నారు 15 మందికి గాయాలు అయ్యాయి. సస్కాట్చివాన్ ప్రావిన్స్‌లోని వెల్డన్ పట్టణం, అక్కడి ఓ కమ్యూనిటీ ప్రాంతంలో ఆగంతకులు వరుసగా కత్తిపోట్లు జరిపి పరారయ్యారు. ఈ దారుణ ఘటనల గురించి తెలియగానే స్థానిక పోలీసు బృందాలు అక్కడికి తరలివెళ్లాయి. దాదాపు 13 చోట్ల కత్తిపోట్లు జరిగినట్లు కనుగొన్నారు. మొత్తం మీద అక్కడ పది శవాలను కనుగొన్నారు. ఆదివారం ఈ ఘటనలు జరిగాయి. ఎప్పుడూ ఆహ్లాదకరంగా ఉండే ఈ ప్రావిన్స్‌లో కత్తిపోట్ల ఘటనలు కలకలం రేకెత్తించాయి. దాడులకు దిగింది ఇద్దరు వ్యక్తులే అని ప్రాథమిక సాక్ష్యాధారాలతో వెల్లడైంది. వీరి కోసం ఈ ప్రావిన్స్ అంతా పోలీసులు జల్లెడ పడుతున్నారు. వెల్డన్ పట్టణం శివార్లలోని గ్రామంలో, జేమ్స్ స్మిత్ క్రీ నేషన్ ప్రాంతంలో పలుచోట్ల కత్తిపోట్లు జరిగాయి. ఘటనల గురించి సస్కాట్చివాన్ ఆర్‌సిఎంపి అసిస్టెంట్ కమిషనర్ రోండా బ్లాక్‌మోర్ విలేకరులకు వివరాలు అందించారు. అనుమానితులు కొందరిని ఎంచుకుని మరీదాడికి దిగి ఉంటారని, అయితే ఇతరులను కొందరిని అటుగా పోతున్న దశలోనే గాయపర్చి ఉంటారని ఆమె వివరించారు.

దుండగుల గుర్తింపు?

ఘటనల తరువాత చాలా సేపటికి దాడులకు పాల్పడిన వారి పేర్లను పోలీసు వర్గాలు వెల్లడించాయి. నేరాలకు పాల్పడి పరారీ అయిన ఇద్దరు వ్యక్తులు డెమియిన్ సాండర్సన్ (31), మైల్స్ సాండర్సన్ (30)గా వీరిని గుర్తించినట్లు తెలిపారు. అయితే ఈ ఘటనలకు వారే బాధ్యులని పూర్తిస్థాయిలో నిర్ధారించలేదు. దుండగులు కత్తిపోట్లకు దిగే ముందు వ్యక్తుల పేర్లను అడిగారని తరువాత వారిపై దాడికి దిగారని ప్రాథమిక సమాచారం బట్టి తెలిసింది. దుండగులు ముఖాలకు తొడుగులు వేసుకున్నారు. దాడికి దిగిన ఓ వ్యక్తిని తాను గుర్తుపట్టానని కత్తిపోట్లలో గాయపడ్డ స్థానిక మహిళ ఒకరు తెలిపారు. దుండగుడికి స్థానికాభిమానం ఎక్కువ అని, తన ప్రాంత వంటకాలు అంటే ఆచారవ్యవహారాలు అంటే ఇష్టం అనిపైగా పెంపుడు జంతువుల పట్ల దయచూపుతాడని, ఇరుగుపొరుగుకు సహాయపడుతాడని తెలిపింది.

ధనలక్ష్మీ రోటో స్పిన్నర్స్ లిమిటెడ్
CIN: L18100TG1987PLC007769
రిజిస్టర్డ్ ఆఫీస్: సర్వే నం. 114 & 115, స్టేషన్ రోడ్, తిమ్మాపూర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509325, మొబైల్: 7306608181.
ఇ-మెయిల్: dhanlaxmiroto@yahoo.co.in / dhanlaxmiroto@gmail.com / investor.relations@dhanroto.com/info@dhanroto.com

35వ వార్షిక సాధారణ సమావేశ ఇ-ఓటింగ్ సమాచారం యొక్క ప్రకటన

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) ద్వారా సెప్టెంబర్ 2022, 29 గురువారం రోజున ఉ. 11.30 గం.లకు కంపెనీ యొక్క ముప్పై ఐదు (35వ)వ వార్షిక సాధారణ సమావేశం నిర్వహించబడును.
ముప్పై ఐదు (35వ)వ AGM నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు ఆర్థిక సంవత్సరం 2021-22 కొరకు కంపెనీ యొక్క వార్షిక నివేదిక RTA-CIL సెక్యూరిటీస్ లిమిటెడ్ వద్ద నమోదైనటువంటి ఇ-మెయిల్ ఐడీలు గల సభ్యులందరికీ పంపబడును. నమోదు చేయని సభ్యుల కొరకు వారి ఇ-మెయిల్ చిరునామాను కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ వద్ద వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేయవలసిందిగా కోరబడుతున్నారు. అందువలన వార్షిక నివేదిక యొక్క కాపీ మెయిల్ ద్వారా పంపబడును.
కంపెనీ యొక్క AGM 29 సెప్టెంబర్, 2022న నిర్వహించబడునట్లుగా ప్రకటించినదో బోర్డ్ డైరెక్టర్‌ల ద్వారా సిఫారసు చేసిన విధంగా రూ. 10 చొప్పున ఒక్కొక్క ఈక్విటీ షేర్ ప్రకారం రూ. 1 (10%) రేటు వంతున ఆర్థిక సంవత్సరం ముగింపు 31 మార్చి 2022 కొరకు డివిడెంట్ యొక్క చెల్లింపు మరియు AGM కొరకు కంపెనీ యొక్క సభ్యుల రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ బుక్స్ 22 సెప్టెంబర్, 2022 నుండి 29 సెప్టెంబర్, 2022 (రెండు దినములతో కలుపుకొని) వరకు మూసివుంచబడునని కంపెనీ నిర్ణయించింది.
పైన తెలిపిన విధంగా డివిడెండ్ 29 సెప్టెంబర్, 2022న లేదా వారి ఆదేశాల ప్రకారం సభ్యుల యొక్క కంపెనీ రిజిస్ట్రార్‌లో ఎవరి పేర్లు అయితే కలిగివున్న సభ్యులకు కంపెనీల చట్టం 2013లోని వర్తించు నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులో AGM తర్వాత చెల్లించబడును. డిమెటీరియలైజ్డ్ రూపంలో ఉన్న షేర్లకు సంబంధించి డివిడెండ్ 29 సెప్టెంబర్, 2022 నాటికి డిపాజిటర్ల నుండి అందుకోవల్సిన లబ్ధిదారుల యాజమాన్య సంస్థ యొక్క వివరాల ప్రాతిపదికపై చెల్లించబడును. డివిడెండ్ చెల్లింపు కొరకు రికార్డ్ తేది 29 సెప్టెంబర్, 2022.
కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 108 ప్రకారం అన్ని తీర్మానములపై ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా ఓటు వేసుకొనే సదుపాయం నోటీసులో పేర్కొనబడినది.
(a) కంపెనీ దిగువ సదుపాయాలను ఏర్పాటు చేయును:
i) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 2015లోని రెగ్యులేషన్ 44 మరియు కంపెనీలు (నిర్వహణ మరియు పరిపాలన రూల్స్) 2014లోని రూల్ 20తో చదవబడే కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 యొక్క నిబంధనలను అనుసరిస్తూ సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం.
ii) సభ్యులకు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా AGM లో హాజరై మరియు పాల్గొనవచ్చును.
iii) కటాఫ్ తేదీ నాటికి సభ్యులు (భౌతికంగా కానీ లేదా డిమెటీరియలైజ్డ్ గానీ రూపంలో కలిగివున్న షేర్లు) అందరికి AGM సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్.
b) రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభమయ్యే తేదీ మరియు సమయం: 26 సెప్టెంబర్, 2022న ఉ. 9.30 గం.ల నుండి.
c) రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేదీ మరియు సమయం: 28 సెప్టెంబర్, 2022న సా. 5.00 గం.ల వరకు.
d) 22 సెప్టెంబర్, 2022 యొక్క కటాఫ్ తేది (రికార్డ్ తేది) నాటికి భౌతిక రూపంలో గానీ లేదా డిమెటీరియలైజ్డ్ రూపంలో గాని షేర్లను కలిగివున్న కంపెనీ యొక్క వాటాదార్లు వారి ఓటును ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వేసుకొనవచ్చును.
e) నోటీసు డిస్పాచ్ అయిన తర్వాత కంపెనీ యొక్క సభ్యులు అయిన మరియు షేర్లను పొందిన వ్యక్తులు RTA-CIL సెక్యూరిటీస్ లిమిటెడ్ నుండి వారి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
f) ఇ-ఓటింగ్‌కు సంబంధించి వివరాలు దిగువ విధంగా ఉన్నవి:
a) ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటింగ్ 28 సెప్టెంబర్, 2022న సా. 5.00 గం.ల తర్వాత అనుమతించబడదు.
b) వార్షిక సాధారణ సమావేశం వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ సూచనల కొరకు వాటాదారులు కంపెనీ యొక్క 35వ వార్షిక సాధారణ సమావేశ నోటీసులోని సూచనలను చదవగలరు.
c) సభ్యుడు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా అతడు/ఆమె ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత కూడా సాధారణ సమావేశంలో పాల్గొనవచ్చును కానీ సమావేశంలో మరలా ఓటు వేయుటకు అనుమతించబడరు.
d) కటాఫ్ తేదీ నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న లబ్ధిదారుల యజమానుల యొక్క రిజిస్ట్రార్‌లో లేదా సభ్యుల రిజిస్ట్రార్‌లో రికార్డ్ అయిన పేరు గల వ్యక్తి మాత్రమే సాధారణ సమావేశంలో రిమోట్ ఇ-ఓటింగ్‌ను మరియు అదేవిధంగా ఓటింగ్ సదుపాయమును వినియోగించుకొనుటకు అర్హులు.
g) సమావేశం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.dhanroto.com పై ప్రదర్శించబడును.
h) ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదేని విచారణలు లేదా సమస్యలు ఉన్నచో సభ్యుల వాటాదారులు తరచుగా అడిగే ప్రశ్నలు ("FAQs") ను రిఫెర్ చేయవచ్చును మరియు హెల్ప్ సెక్షన్ క్రింద www.evotingindia.com వద్ద లభ్యమగు ఇ-ఓటింగ్ మాన్యువల్ లేదా ప్రాతపూర్వకముగా helpdesk.evoting@cdslindia.comకు ఇ-మెయిల్ చేయవచ్చును లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానమునకు సంబంధించి ఫిర్యాదుల విభాగమునకు CIL సెక్యూరిటీస్ లిమిటెడ్ యొక్క అధికారి అయిన శ్రీ వి.ఎస్.ఎం యాదవరాజు, కార్యాలయం: 214, రాఘవ రత్న టవర్స్, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఇ-మెయిల్ ఐడి: rta@cilsecurities.com లేదా టెలీ నెం. 040-23202465పై సంప్రదించవచ్చును.
బోర్డు ఉత్తర్వు ద్వారా
ధనలక్ష్మీ రోటో స్పిన్నర్స్ లిమిటెడ్ తరపున
సం/-
రాజ్‌కుమార్ ఇనాని
మేనేజింగ్ డైరెక్టర్ (DIN: 00885466)
ప్రదేశం: తిమ్మాపూర్
తేది: 06.09.2022

రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్

• రూ. 500కే ఎల్‌పిజి సిలిండర్ • గుజరాత్ ఓటర్లపై రాహుల్ హామీల వర్షం

అహ్మదాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం గుజరాత్ ఓటర్లపై హామీల వర్షం కురిపించారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ గెలుపొంది అధికారంలోకి వస్తే రైతులకు రూ. 3 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, ప్రస్తుతం రూ. 1000 దాటిన ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ. 500కు తగ్గిస్తామని, రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ఉచిత విద్యుత్ అందచేస్తామని, అదేవిధంగా సామాన్య వినియోగదారులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందచేస్తామని రాహుల్ ప్రకటించారు. అహ్మదాబాద్‌లోని సబర్మతి నదిఒడ్డున నిర్వహించిన పరివర్తన్ సంకల్ప్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ఈ ఏడాది డిసెంబర్‌లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని గుజరాత్ ప్రజలకు పలు వాగ్దానాలు చేశారు. రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, 3,000 ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు నిర్మిస్తామని, బాలికలకు ఉచిత విద్యను అందచేస్తామని, పాల ఉత్పత్తిదారులకు లీటరుకు రూ. 5 సబ్సిడీ అందచేస్తామని రాహుల్ ప్రకటించారు. గుజరాత్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని నిర్మించిన బిజెపి ప్రభుత్వం పటేల్ ఆశయాలను విస్మరించిందని రాహుల్ ఆరోపించారు.

విశ్వాస పరీక్ష నెగ్గిన సోరెన్

• అనుకూలంగా 48 ఓట్లు • బిజెపియేతర ప్రభుత్వాలను కూల్చుతున్నారని కేంద్రంపై సిఎం హేమంత్ ధ్వజం • హేమంత్‌పై వేలాడుతున్న అనర్హత కత్తి

రాంచీ : జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సర్కార్ విశ్వాస పరీక్ష నెగ్గింది. ఆయన ప్రభుత్వానికి మద్దతుగా 48 ఓట్లు వచ్చాయి. విశ్వాస పరీక్షకు ముందే అసెంబ్లీ నుంచి బిజెపి సభ్యులు వాకౌట్ చేయడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క ఓటు కూడా రాలేదు. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీలో జెఎంఎంకు 30, కాంగ్రెస్‌కు 18, ఆర్‌జెడికి 1, ఎన్‌సిపికి 1, సిపిఐఎంఎల్‌కు ఒక్క ఎంఎల్‌ఏ ఉన్నారు. ప్రతిపక్ష బిజెపికి 26, ఏజెఎస్‌యుకు 2, ఇద్దరు ఇండిపెండెంట్ శాసనసభ్యులు ఉనారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కావాల్సిన మ్యాజిక్ నెంబర్ 41 కాగా జెఎంఎం కూటమికి 48 ఓట్లు అనుకూలంగా వచ్చాయి. విశ్వాస పరీక్షకు ముందు హేమంత్ సొరేన్ బిజెపి విధానాలను విమర్శించారు. కేంద్రం బిజెపియేతర ప్రభుత్వాలను కూల్చేస్తోందని ఆరోపించారు. మరోవైపు విశ్వాస పరీక్ష నెగ్గినా సొరేన్ మెడపై అనర్హత కత్తి వేలాడుతోంది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేరు మీద గనుల తవ్వకం లీజు ఉందని, ఆయన లాభదాయక పదవిని నిర్వహిస్తున్నారని బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ ఈ ఏడాది ఫిబ్రవరి 10న ఆరోపించారు. దాస్ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం ఫిబ్రవరి 11న గవర్నర్ రమేశ్ బయిస్‌ను కలిసి, ఫిర్యాదు చేసింది. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 9ఏ ప్రకారం సోరెన్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించాలని, ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరింది. దీనిపై అభిప్రాయాన్ని తెలపాలని ఎన్నికల సంఘం గవర్నర్ కోరింది. ఎన్నికల సంఘం మొదట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసు ఇచ్చింది. సోరెన్‌కు మైనింగ్ లీజ్ మంజూరుకు సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించాలని ఆదేశించింది. ఈ పత్రాలన్నిటినీ పరిశీలించిన తర్వాత మే 2న సోరెన్‌కు నోటీసు ఇచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ నేతృత్వంలోని ధర్మాసనం సమక్షంలో బిజెపి, సోరెన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సోరెన్ తరపు న్యాయవాదుల వాదనలు ఆగస్టు 12తో ముగిశాయి. సొరేన్ అనర్హతపై ఎన్నికల సంఘం ఇప్పటికే గవర్నర్‌కు నివేదిక పంపించింది. సొరేన్‌పై వేటు తప్పదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఆయన తాజా విశ్వాస పరీక్షతో పెద్ద ఒరిగేదేమీ ఉండదని అభిప్రాయపడుతున్నారు.

శరణార్థుల రప్పింతకు లంకలో కమిటీ

కొలంబో : తమిళనాడులోని శ్రీలంక శరణార్థులను తిరిగి లంకకు రప్పించేందుకు శ్రీలంక ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వం సోమవారం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. శ్రీలంకలో రక్తసిక్త అంతర్యుద్ధం దశలో వేలాది మంది లంక జాతీయులు తమిళనాడుకు పారిపొయ్యారు. చాలా ఏళ్లుగా శరణార్థులుగా అక్కడనే ఉంటున్నారు. తమిళనాడులోనే లక్ష మందికి పైగా శ్రీలంక శరణార్థులు ఉన్నారని అధికారిక లెక్కలు నిర్ధారించాయి. వీరిలో దాదాపు 68000 మందిని ప్రభుత్వ నిర్వహణలోని క్యాంపులలో ఉంచారు. వీరిని గుర్తించడం, తిరిగి శ్రీలంకకు రప్పించడం వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు దేశ అధ్యక్షులు రణిల్ విక్రమసింఘే చొరవతో ప్రెసిడెంట్ కార్యాయం కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి దేశ అధ్యక్షుడి అదనపు కార్యదర్శి చందిమా విక్రమసింఘే సారధ్యం వహిస్తారు. ఇమిగ్రేషన్, విదేశాంగ మంత్రిత్వశాఖ , రిజిస్ట్రార్ జనరల్ విభాగానికి చెందిన సీనియర్ అధికారులు కమిటీలో సభ్యులుగా ఉంటారు. శరణార్థులను తిరిగి వెనకకు తీసుకువచ్చే ప్రక్రియ విధివిధానాలను ఖరారు చేస్తారు. దీనిని వేగవంతం చేస్తారు. అయితే తమిళనాడులో నివాసం పొందిన వేలాది మందిలో కేవలం నాలుగువేల మంది శ్రీలంక జాతీయులు తిరిగి స్వదేశం వెళ్లడానికి ఇష్టపడుతున్నట్లు వెల్లడైంది. చెన్నైలోని శ్రీలంక దౌత్య కార్యాలయ ఉన్నతాధికారులు శరణార్థులను దేశానికి పంపించే యత్నాలను సమన్వయ పరుస్తోంది.

కన్యత్వ పరీక్షలో నెగ్గనందుకు జరిమానా

జైపూర్ : రాజస్థాన్‌లోని భిల్వారాలో 24 ఏళ్ల మహిళకు ఆమె అత్తమామలు "కన్యత్వ పరీక్ష" నిర్వహించగా అందులో ఆమె "విఫలం" కావడంతో పంచాయతీ పెద్దలు ఆమెకు రూ. 10 లక్షల జరిమానా విధించారు. ఈ సంఘటనపై బాధిత మహిళ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం ఆమె అత్తమామలపై కేసు నమోదు చేశారు. ఈ ఏడాది మే 11న తన కుమార్తెకు భిల్వారాలో వివాహమైందని, అదే రోజే ఆమెకు కన్యత్వ పరీక్షను ఆమె అత్తమామలు జరిపించారని ఆ మహిళ తల్లిదండ్రులు తెలియచేశారు. కన్యత్వ పరీక్షలో విఫలం అయినందుకు తన కుమార్తెను ఆమె అత్తమామలు చిత్రహింసలకు గురిచేశారంటూ వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వివాహం జరగడానికి ముందే తాను అత్యాచారానికి గురయ్యానని, దీనిపై సుభాష్ నగర్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైందని బాధిత మహిళ తన అత్తమామలకు తెలియచేసినట్లు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

చైనాలో భూకంపం 44 మంది మృతి

బీజింగ్ : నైరుతి చైనా లోని సిచువాన్ ప్రావిన్స్‌లో సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో భారీ భూకంపం సంభవించి దాదాపు 44 మంది ప్రాణాలు కోల్పోయారు. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.8 గా నమోదైందని 16 కిమీ లోతున ప్రకంపన కేంద్రీకృతమైందని చైనా భూకంప నెట్‌వర్క్ సెంటర్ వెల్లడించింది. లూడింగ్ కౌంటీకి 39 కిమీ దూరంలో భూకంప ప్రకంపన కేంద్రీకృతమైందని, 5 కిమీ పరిధిలో అనేక గ్రామాలు ఉన్నాయని పేర్కొంది. సిచుయాన్ రాజధాని చెంగ్డులో ప్రకంపనలు విస్తరించాయి. చెంగ్డులో అనేక భవనాలు దెబ్బతిన్నాయి.

కాబూల్‌లో రష్యా ఎంబసీ వద్ద ఆత్మాహుతి దాడి

కాబూల్ : అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని రష్యా దౌత్యకార్యాలయం వెలుపల సోమవారం జరిగిన ఆత్మాహుతి దాడిలో ఇద్దరు రష్యన్ దౌత్య సిబ్బందితోపాటు మరో అఫ్ఘాన్ పౌరుడు మరణించాడు. ఈ దాడిని రష్యా ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది ఆమోదయోగ్యం కాని ఉగ్రవాద చర్యగా రష్యా అభివర్ణించింది. రష్యా దౌత్య కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద తమ వీసాల పరిస్థితి తెలుసుకోవడానికి కొందరు అఫ్ఘాన్ పౌరులు వేచి ఉన్న సమయం లో ఆ ప్రదేశం వద్దనే ఆత్మాహుతి దాడి జరిగింది. వీసాలు పొందిన అభ్యర్థుల పేర్లను చదవడానికి ఒక రష్యన్ దౌత్యాధికారి వెలుపలకు వచ్చిన సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు రష్యా విదేశాంగ కార్యాలయం, రష్యా అధికారిక వార్తా సంస్థ రియా నోవోస్తి తెలియచేశాయి. ఈ పేలుడుకు బాధ్యత వహిస్తున్నట్లు ఇప్పటివరకు ఎవరి నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు.

కొండపై నుంచి దొర్లిపడిన రెండు కార్లు

ఏడుగురి మృతి

జమ్మూ : జమ్మూ కశ్మీరులోని దోడా జిల్లాలో సోమవారం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాలలో ఏడుగురు వ్యక్తులు మరణించారు. ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తున్న రెండు కార్లు అదుపు తప్పి లోయలో ఉన్న వాగు లో పడిపోవడంతో ఏడుగురు మరణించగా మరో వ్యక్తి గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దోడాభదేర్వా రోడ్డుపై 6 గంటల వ్యవధిలో ఈ రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఎస్ఎస్‌పి అబ్దుల్ ఖయ్యూమ్ తెలిపారు. మృతులలో రెండు జంటలు ఉన్నాయని ఆయన చెప్పారు.

Gokaraju Rangaraju College of Pharmacy
Bachupally, Via Nizampet Road, Hyderabad – 90 Ph.91-7095271271
Web site: www.grcp.ac.in, email: info@grcp.ac.in
Approved by AICTE, New Delhi, PCI, New Delhi & Affiliated to Osmania University, Hyderabad.

FACULTY REQUIREMENT
Applications are invited from the eligible candidates for the posts of
Professors and Asst. Professors
Qualification & Salary: As per PCI/AICTE/ State Government norms.
Applications with supporting documents of qualifications and experience should reach the undersigned on or before 15th September 2022.
Date: 06.09.2022 Principal, GRCP

గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
GAYATRI
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి-1, టిఎస్ఆర్ టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ, ఇండియా.
టెలిఫోన్: +91 40 23310330/4284/4296, ఫ్యాక్స్: +91 4023398435
ఇ-మెయిల్: cs@gayatri.co.in, వెబ్‌సైట్: www.gayatri.co.in
CIN: L99999TG1989PLC057289

వార్షిక సాధారణ సమావేశము మరియు రిమోట్ ఇ-ఓటింగ్ నోటీసు

వార్షిక సాధారణ సమావేశము
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ యొక్క 33వ వార్షిక సాధారణ సమావేశము ('AGM')ను AGM నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలు ముగించుటకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో-విజువల్ సాధనాలు ('OAVM') ద్వారా మాత్రమే 27 సెప్టెంబర్, 2022, మంగళవారము మ. 03.30 గం॥లకు (IST) నిర్వహించబడును. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా (ఇకముందు MCA సర్క్యులర్‌గా పిలువబడును) జారీ చేసినట్లుగా సాధారణ సర్క్యులర్ల ప్రకారం మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ('SEBI' సర్క్యులర్లు) ప్రకారం కంపెనీ యొక్క ఆర్థిక సంవత్సరం 2021-22 (వార్షిక రిపోర్టు) కంపెనీ యొక్క వార్షిక రిపోర్టుతో పాటు 33వ వార్షిక సాధారణ సమావేశము నోటీసును కంపెనీ సెప్టెంబర్ 05, 2022న/రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('RTA'), KFin టెక్నాలజీస్ లిమిటెడ్/డిపాజిటరీల వద్ద నమోదైన సభ్యుల ఇ-మెయిల్ చిరునామాలకు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే పంపడమైనది.
కంపెనీ యొక్క వార్షిక రిపోర్టుతో పాటు AGM నోటీసు ఇ-కాపీ, కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gayatri.co.in వద్ద లభ్యమగును మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు అయిన బిఎస్ఇ లిమిటెడ్ ('BSE') మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ('NSE') యొక్క వెబ్‌సైట్లు అనగా www.bseindia.com and www.nseindia.comలోని సంబంధిత సెక్షన్ నుండి అనుసంధానము చేసుకొనవచ్చును. AGM నోటీసు KFin టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://evoting.kfintech.com వద్ద కూడా లభ్యమగును.
రిమోట్ ఇ-ఓటింగ్:
కంపెనీలు (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడు కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 108 క్రింద మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 44 క్రింద మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సాధారణ సమావేశములపై సెక్రటేరియల్ స్టాండర్డ్స్ ('SS-2') ప్రకారం సమయానుసారముగా సవరిస్తూ కంపెనీ యొక్క సభ్యులకు AGM సమయములో మరియు AGMకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును ఏర్పాటు చేసి AG